సాక్షి - 26-4-2011

స్థానికం

# ప్రజావాణి... మారిన బాణి

## 77 శాఖల్లో ఆన్‌లైన్ దరఖాస్తులు

- విజ్ఞప్తుల అనుశీలనకు వెబ్‌సైట్ ప్రారంభం
- తొలిరోజు 326 దరఖాస్తులు
- కలెక్టర్ కీలక నిర్ణయాలు

క్టరేట్, న్యూస్‌లైన్ :

కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వారం
ులకే స్మితా సబర్వాల్ తనదైన ముద్ర వేసు
న్నారు. ప్రజా వినతుల పరిష్కారానికి అధికా
ు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె
దటి నుంచే చెప్పుకుంటూ వచ్చారు. ఆ
ావం సోమవారం జరిగిన గ్రీవెన్స్‌సెల్‌లో
ష్టంగా కనిపించింది. వందలాది మంది బాధి
ు తమను ఏళ్లగా వెంటాడుతున్న సమ
ు పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున తరలొ
ు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని
మ్మ చేయకుండా ఆ దిశగా కలెక్టర్ చర్యలు
ంభించారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో
దుపర్చడమే కాకుండా వాటి పరిష్కారానికి
ారులు ఏ మేరకు పనిచేశారో వివరించా
ఆదేశించారు. ఒక్క సోమవారం రోజే 326
ాస్తులు వచ్చాయి. ప్రజల ఆశలకు అనుగు
ా కలెక్టర్ వారి ముందే దరఖాస్తులను ఆన్
ో నిక్షిప్తం చేయించారు. పేదలకు ప్రయో
చేకూర్చేందుకు మరో అడుగు ముందుకే
ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తుల
్కార పరిస్థితిని తెలుసుకునేందుకు



సమస్యలు వింటున్న కలెక్టర్ స్మితా సబర్వాల్

ప్రజలకు ఉపయోగకరంగా ఉండే వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. వెబ్‌సైట్‌లో ప్రజలు తాము ఇచ్చిన దరఖాస్తు ఏ స్థితిలో ఉందో తెలుసుకునే అవకాశాన్ని కల్పించారు. ఇప్పటి వరకు జిల్లాలో ప్రజావాణిలో 5,626 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో వారం రోజుల్లోనే 1,700 దరఖాస్తులు పరిష్కరించినట్లు కలెక్టర్ చెప్పారు. 15రోజుల్లో దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించామని, 77 దరఖాస్తులను ప్రభుత్వ శాఖల్లో ఆన్‌లైన్‌లో ఉంచామని పేర్కొన్నారు.

### దరఖాస్తుల పరిష్కారం తెలుసుకోవచ్చు ఇలా

కలెక్టర్ స్మితా సబర్వాల్ చొరవతో పేదల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వెబ్‌సైట్ జిల్లా ప్రజలకు ప్రయోజనం చేకూర్చనుంది. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు ఏ స్థి



కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తున్న అధికారులు

తిలో ఉన్నాయో తెలుసుకునే వీలు బాధితులకు కలుగుతుంది. వెబ్‌సైట్ చిరునామా http://prajavani.apnic.inలో క్లిక్ చేయాలి. వెబ్‌సైట్‌లోకి వెళ్లి జిల్లా పేరు కింద కరీంనగర్‌ను ఎంపిక చేసుకుని, యూజర్ పేరు కింద guestఅని, పాస్‌వర్డ్ కింద guest 123అని టైపు చేయాలి. సబ్‌మిట్‌పై క్లిక్ చేయాలి. అనంతరం వచ్చే డిస్‌ప్లేలో మీ ఫిర్యాదు ఏ అధికారికి వెళ్లింది, దాని స్థితి తెలుసుకోండి అనే దానిపై క్లిక్ చేయాలి. ఆ తర్వాత ఫిర్యాదు సంఖ్య వస్తుంది. అప్పుడు ఫిర్యాదు సంఖ్యను నమోదు చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేస్తే ఆ దర ఖాస్తు ఎవరికి వెళ్లింది, ఏ స్థితిలో ఉందనే సమాచారం తెలుసుకోవచ్చు.

## ప్రజా విశ్వాసానికి అనుగుణంగా పనిచేయాలి

కలెక్టరేట్, న్యూస్‌లైన్: ప్రజలు అధికారులపై ఎంతో నమ్మకం, విశ్వాసంతో ఫోన్ చేసి సమస్యలు వివరిస్తారని, వాటి పరిష్కారానికి కృ షి చేయాలని కలెక్టర్ స్మితా సబర్వాల్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం డయల్‌యువర్ కలెక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ సోమవారం వచ్చిన ఫిర్యాదులను బుధ వారం లోగా పరిష్కరించాలని ఆదేశిం చారు. ప్రజలు తమ సమస్యలపై 0878 2262301కు ఫోన్ చేసి పేరు, ఊరు పేరుతో పూర్తి వివరాలు తెలపాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విజ్ఞప్తులపై స్పందించారు. సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనపు జేసీ సుందర్ అబ్నార్, డీఆర్వో పీబీఆర్ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.